

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్‌ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

- విశ్వంభర, హైదరాబాద్

దుందుభి నదిపై బ్రిడ్జి కోసం ఎంపీ మల్లు రవికి వినతిపత్రం

విశ్వంభర,కల్వకుర్తి: కల్వకుర్తి తెల్కపల్లి రోడ్డుమార్గంలో రఘుపతిపేట దగ్గర దుందుభి నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి గారికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం స్టేట్ కోఆర్డినేటర్ మేకల కురుమయ్య లేఖ రాయడం జరిగింది. రఘుపతిపేట దగ్గర మరియు సిర్సవాడ గ్రామాల దగ్గర వంతెన నిర్మాణాలు చేపడితే ఇరు ప్రాంతాల ప్రజలకు రవాణా పరంగా, వ్యాపారపరంగా మేలు జరుగుతుందని ఎంపీ మల్లు రవి కి విజ్ఞప్తి చేశామని చెప్పారు. వంతెన నిర్మాణం కోసం ఇచ్చిన వినతిపత్రాన్ని చదివిన ఎంపీ మల్లు రవి సానుకూలంగా స్పందించారని కురుమయ్య పేర్కొన్నారు. నేను ఇచ్చిన వినతిపత్రంతో తెలంగాణ పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కి ఎంపీ మల్లు రవి మరొక లేఖ రాయడం జరిగిందని తెలియజేశారు. ఇవాళ డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్ మెంట్ కార్యదర్శి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎంపీ మల్లు రవి ఇచ్చిన లేఖను అందజేయడం జరిగిందని కురుమయ్య పేర్కొన్నారు.

పేదింటి బిడ్డ డాక్టర్ కావాలనే కలకు అడ్డుగా మారిన పేదరికం

విశ్వంభర, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కాటారం గ్రామానికి చెందిన ఎస్సీ నేతకాని నిరుపేద కుటుంబానికి చెందిన గంట లక్ష్మివెంకటస్వామి దంపతుల కుమార్తె గంట జ్యోత్స్నఎంబీబీఎస్‌లో సీటు సాధించి ఖమ్మం జిల్లా లోని మమతా మెడికల్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతా ఉంది. వారి తల్లిదండ్రులు వారికి ఉన్నటువంటి కొద్దిపాటి భూమిని కూతురు చదువు నిమిత్తం అమ్ముకొని గత మూడు సంవత్సరాలు విద్య కోసం ఖర్చు చేయడం జరిగింది. ప్రస్తుతం జోత్స్న వాళ్ళ నాన్న బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతుండు అమ్మ కూలినాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. డాక్టర్ కావాలంటే ఇంకా రెండు సంవత్సరాల చదువు చదవాల్సి ఉంది. కానీ ఆ చదువు అయ్యే ఖర్చులను ఆ కుటుంబం భరించే స్థితిలో లేదు. కనుక నిరుపేద కుటుంబానికి చెందిన గంట జ్యోత్స్న ఎంబిబిఎస్ చదువు అర్ధాంతంగా ఆగిపోతుందని, డాక్టర్ కావాలని కోరిక నెరవేరలేకపోతుందని ఎంతో ఆవేదన చెందుతుంది. ఊహించని ఖర్చులు ఏర్పడడంతో ఎటు కాని వారం అయ్యామని ఆ విద్యార్థి ఆవేదన చెందుతుంది. ఫీజులు కట్టకపోవడంతో హాల్ టికెట్ కూడా ఇవ్వడం లేదని, తన ఆవేదనను వ్యక్తం చేస్తుంది . నేను డాక్టర్ అయ్యాక సమాజానికి సేవ చేస్తా అని తెలియజేస్తూ దాతలు ముందుకు వచ్చి నిరుపేద నేతకాని సామాజిక వర్గానికి చెందిన గంట జ్యోత్స్న విద్యాభివృద్ధి కొరకు ఆర్థిక సహాయం చేయగలరని వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

అనాథ విద్యార్థులతో బీబీక్యూ రెస్టారెంట్లో డిన్నర్ చేసిన మంత్రి సీతక్క

**విశ్వంభర, హైదరాబాద్ఃఃః